# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 29 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 178, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రక్త పాతానికి చోటులేదు

**బీజేపీ పాలన కోరుకుంటున్న కాశ్మీర్ ప్రజలు**

**మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ**



జమ్మూ సెప్టెంబర్ 28(నిఘా న్యూస్) తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న

..మిగతా 2లో



## కమీషన్‌ను తప్పుదోవ పట్టించిన కాళేశ్వరం ఈఎన్సీ

**జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ మండిపాటు**

2

# పేదలకు... అందని న్యాయం

**ధనికులతో పోలిస్తే పేదలకు అన్యాయమే జరుగుతుంది**

## మెరుగైన సమాజం కోసం న్యాయ వ్యవస్థలో మార్పులు రావాలి

- పేదలకు న్యాయం దక్కేలా చూడండి
- మహిళలపై అఘాయిత్యాలను ఎదుర్కోవడానికి సంఘటిత కృషి అవసరం
- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అవసరం ఉంది
- ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను అధ్యయనం చేయాలి
- నిబద్ధతతో పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, పథకాలు ప్రధానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము




**సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలి**

హైదరాబాద్ సెప్టెంబర్28 (నిఘా న్యూస్) ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేధను మరింత ఉ పయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద

..మిగతా 2లో



## అక్రమ నిర్మాణాల వెనక... పెద్దల హస్తమే ఉంది

**పేదలెవరు అక్రమ నిర్మాణాలు చేపట్టరు**

**హైడ్రా అంటే భద్రత, భరోసా**

**హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం**

**ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే**


**హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ**

హైదరాబాద్ సెప్టెంబర్ 28(నిఘా న్యూస్) ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన విరీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అవిరీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అవిన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం. దాని పక్కన

..మిగతా 2లో

## స్వర్ణాంధ్ర కోసం సలహాలు ఇవ్వండి



**ఈ-సర్టిఫికెట్ ద్వారా అభినందనలు అందుకోండి: బాబు**

2

## అన్ని సేవలూ కలిపి ఓకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు



**రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన**

**మహిళల పేరుతో జారీకి సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్ సెప్టెంబర్ 28(నిఘా న్యూస్) ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సవిరీక్షించి పథకాన్ని ముందు కు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయం లో సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుం బాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజె క్టుగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

**పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం**

**మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్) మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. విరీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా

..మిగతా 2లో




## ఎట్టి పరిస్థితుల్లోనూ మూసి నిర్వాసితులు ఖాళీ చేయాల్సిందే

**2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలి**

**మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం**

**వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ**

**కార్పోరేషన్ ఎండి దాన కిశోర్ వెల్లడి**

హైదరాబాద్ సెప్టెంబర్ 28(నిఘా న్యూస్) మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డ్కెరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకిరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన విరీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల




ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.విరీకుపైగా వర్షపాతం నమోద్కెంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా

..మిగతా 2లో



## హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

**కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది**

**కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,సెప్టెంబర్28(నిఘా న్యూస్): చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్ స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్

..మిగతా 2లో

## కల్తీ లడ్డూపై దమ్ముంటే సిబిఐ విచారణ కోరండి



**చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడరాదు అందుకే ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ**

2

## కేబీఆర్ పార్కు చుట్టూ... ఆరు జంక్షన్ల అభివృద్ధి




**రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం**

2

## కల్తీ నెయ్యిపై సిట్ బృందం విచారణ ప్రారంభం



2

# కమీషన్‌ను తప్పుదోవ పట్టించిన కాళేశ్వరం ఈఎన్సీ

**జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ మండిపాటు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్)** మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా, సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా, దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు. తగిన దస్త్రాలు సమర్పిస్తే సవరించుకునే అవకాశం ఇస్తామని అన్నారు. తనకు ఆంగ్లంపై పూర్తిగా పట్టు లేదని వెంకటేశ్వర్లు తెలపగా, ఆంగ్లంపై పట్టు లేకుండానే కాళేశ్వరం సీఈగా ఎలా పని చేశారని కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

# స్వర్ణాంధ్ర కోసం సలహాలు ఇవ్వండి

**అమరావతి సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్)** స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను పంపవచ్చన్నారు. ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

# హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

మొదటి పేజీ తరువాయి...

సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పొరాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెట్కొర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానివిరీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టుకున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని, అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యిపై సిట్ బృందం విచారణ ప్రారంభం

**తిరుపతి సెప్టెంబర్ 28(నిఘా న్యూస్)** తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుపతికి చేరుకుంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల వెళ్లనున్నారు. ఇప్పటికే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతికి చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమ మహేశ్వర్ (విజయవాడ), సూర్యనారాయణలు సీఐ సత్యనారాయణ (అన్నమయ్య జిల్లా) తిరుపతికి చేరుకున్నారు. సిట్‌లో సభ్యుడు తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. ముందుగా పోలీసు గెస్టు హౌస్‌కు చేరుకున్న సిట్ బృందం. ఆపై తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలకు వెళ్లి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలని సిట్ బృందం కలువనుంది. ఆపై తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం సభ్యులు దర్శించుకోనున్నారు. ఆ తరువాత తిరుమల అన్నమయ్య భవన్ సిట్ సమావేశం కానుంది. కాగా తిరుమల లడ్డూ వివాదాన్ని సీరియస్‌గా తీసుకున్న సర్కార్ నెయ్యి కల్తీపై విచారణకు సిట్‌ను నియమించిన విషయం తెలిసిందే. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్‌లో పనిచేసిన గోపినాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. మరి కాసేపట్లో ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఈ సిట్ టీమ్‌లో మరి కొంతమంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలను ఏపీ ప్రభుత్వం నియమించనుంది. కాగా.. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన నిజనిజాలు వెలుగులోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వెంటనే చంద్రబాబు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది.

# పేదలకు అందని న్యాయం

మొదటి పేజీ తరువాయి...



వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానంగా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగాహన అత్యవసరం అని అన్నారు. భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థ శాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నదని తెలిపారు. దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభ ధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు. మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధత అనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉన్నారని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువలో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులుగా నూతన స్నాతకులు ఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శనతో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అవిరీషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68, 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115, 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లలో , ప్రదానం చేయబడ్డాయి.ఆనంద ఉత్సాహలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహలు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

మొదటి పేజీ తరువాయి...



మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు.హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, వీరికోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడ్కెనా రావచ్చని, తాము వీరి వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు.హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ వీరికు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తమ ఇళ్లను సైతం కూల్చివేస్తారనే భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువుకు చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. తమ ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని భయంతో సదరు మహిళ బలవన్మరణానికి పాల్పడిరది. గతవారం నల్ల చెరువులో నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. స్థానికంగా 20 ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. దీంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇక ఈ ఘటనపై హైడ్రా చీఫ్ ఎవి రంగనాథ్ స్పందించారు. బుచ్చమ్మ మరణానికి హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం ఇచ్చారు. ర ÷రీష్ట్రంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించి కూల్చివేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. దీంతో నగరంతోపాటు నగర శివారు ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. దీంతో వేలాది ఇళ్లను కూల్చివేశారు. ఆ సమయంలో హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినా వీటిని ఏ మాత్రం లక్ష్య పెట్టకుండా హైడ్రా తన పని తాను చేసుకు పోతుంది. దీంతో బాధితులంతా బీఆర్ఎస్ భవన్‌కు క్యూ కడుతున్నారు. అందులోభాగంగా ఈ రోజు కేటీఆర్, హరీశ్‌రావులను కలిసేందుకు వారంతా బీఆర్ఎస్ భవన్‌కు చేరుకున్నారు

# అక్రమ నిర్మాణాల వెనక పెద్దల హస్తమే ఉంది

మొదటి పేజీ తరువాయి...

ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడిరచారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెస్ట్ ఉద్దేశ్యం వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ విరీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన, ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అవిరీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ మూసి నిర్వాసితులు ఖాళీ చేయాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికి కూపంలా మారింది. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.విరీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.విరీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30 లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రజలందరూ సహకరించాలని దాన కిషోర్ విజ్ఞప్తి చేశారు. అప్పట్లో మూసీకి భారీ వరదలు వచ్చాయని, గతంలో వరదలతో ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలోనూ నిర్వాసితులను తరలించారని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్ లో ప్రస్తుతం కోటి జనాభా ఉందని, హైదరాబాద్‌కు వరదల ముంపును తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీకి వరద పోటెత్తితే ఇబ్బంది పడేది స్థానికంగా ఉండే జనాలేనని చెప్పారు. ప్రముఖ కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టామని, నగరంలో వచ్చే మురికినంతా క్లీన్ చేసే ప్రక్రియ మొదలుపెట్టామని పేర్కొన్నారు. మూసీలో మంచినీరు ప్రవహిస్తే వ్యవసాయం మరింత పెరుగుతుందని, 2026 నాటికి మూసీలో మంచినీరు ప్రవహించేలా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తామని దానకిషోర్ చెప్పారు.

# రక్త పాతానికి చోటులేదు

మొదటి పేజీ తరువాయి...



తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయ మైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్య లన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూ కశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుం టున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుం టున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# కల్తీ లడ్డూపై దమ్ముంటే సిబిఐ విచారణ కోరండి

**చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడరాదు**

**అందుకే ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ**

**విశాఖపట్నం సెప్టెంబర్ 28(నిఘా న్యూస్)** పార్టీ అధ్యక్షుడు జగన్ పిలుపు మేరకు వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించామని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడిరచారు. స్వార్థ రాజకీయాల కోసం సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ప్రసాదం విరీద ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడకూడదని వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించామన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించు కోవడానికి జగన్‌ను వెళ్లనీయకుండా అడ్డుకున్నారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎంతటికైన దిగజారతాడని విమర్శించారు. చంద్రబాబు ఆడిన అబద్దాలను నిజం చేయడానికి పడుతున్న తపన చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. విరీ ఆరోపణ నిజమైతే సీబీఐ విచారణ వేయమని కేంద్రానికి లెటర్ రాయాలని పేర్కొన్నారు. వీరికు దమ్ము, ధైర్యం వుంటే కమిటీ వేయమని హైకోర్టులో అఫిడవిట్ వేయాలన్నారు. రాజకీయాల కోసం ఇలాంటి నీచ ఆలోచనలు ఎలా చేస్తున్నారని బొత్స ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌లో 4 వేల ఉద్యోగాలు తీసే పరిస్థితి వచ్చిందని, దీనికి విరీరు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నలు గుప్పించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవటానికి అడుగులు వేయడం మానేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 100 రోజుల్లో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ 100 రోజుల్లో 27వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని, సంపద సృష్టిస్తామని చెప్పి అప్పులు సృష్టిస్తున్నారన్నారు. ప్రజలకు అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలు ఎప్పటి నుండి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వీరికు నిజంగా చిత్తశుద్ధి ఉంటే థర్డ్ పార్టీ ఎంక్వైరీ వేయాలన్నారు.

# కేబీఆర్ పార్కు చుట్టూ... ఆరు జంక్షన్ల అభివృద్ధి

**రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం**

**హైదరాబాద్ సెప్టెంబర్ 28(నిఘా న్యూస్)** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల ఆరు జంక్షన్ల అభివృద్ధి నమూనా వీడియోలను జీహెచ్ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సిఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్ఎంసీ అభివృద్ధి చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.



కాప్రా సర్కిల్‌లోని కుషాయిగూడ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.

*-కాప్రా, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):*

## సిపిఎం కార్యదర్శిగా మేకల అశోక్ రెడ్డి



**చిలుకానగర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్- ఎ-శాఖ మహాసభ గణేష్ నగర్ లో ఎస్ నాగరాజు నివాసం వద్ద యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శిగా మేకల అశోక్ రెడ్డిని ఎన్నుకొన్నారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి జే. వెంకన్న, నూతన శాఖ కార్యదర్శిగా ఎన్నికైన శాఖ కార్యదర్శి మేకల అశోక్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసింది అందులో ప్రధానంగా ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లను కూల్చవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప్పల్, చిలుకా నగర్ డివిజన్లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని వీటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ నాగరాజు, ఎస్.యాకయ్య, రాఘవరావు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు కంప్యూటర్ల పంపిణీ



**మౌలాలి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ యూత్ అద్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఎన్టీఆర్ సర్కిల్ లో లయన్స్ క్లబ్, అదిరా లాప్ టాప్స్ కంప్యూటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు పేద విద్యార్థులకు కంప్యూటర్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అమోఘమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వాహణ



**తూప్రాన్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కౌన్సిలర్లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల్లో గల ప్రతిభను వెలికి తీయడానికి తూప్రాన్ మున్సిపల్ సంఘం, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీ నిర్వహించామని గెలుపొందిన విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున బహుమతులు ప్రధానం చేస్తామని తెలియజేశారు. ఈకార్య క్రమంలో జిఎంఆర్ శ్రీనివాస్, ఇంజనీర్ వేణు, తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కమిషనర్ కాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు, జిఎంఆర్ కార్యవర్గం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవలో మాజీ మంత్రి కృష్ణా యాదవ్




**కాచిగూడ, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** కాచిగూడ జూనియర్ కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత కృష్ణ యాదవ్, సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వారు కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా యాదవ్, నాయకులు కృష్ణ కుమార్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక సంస్థలకు మార్గదర్శి డివి రమణ

### గీతారత్న పురస్కార గ్రహీతకు ఘన సన్మానం

### డి.వి.రమణను అభినందించిన ధార్మిక సంస్థలు



**కర్నూలు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** కర్నూలు నగరంలోని శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి భగవద్గీత ప్రచార సంఘం అధ్యక్షులుగా ఉంటూ, దాదాపు 40 సంవత్స రాలుగా భగవద్గీత వ్యాప్తికి కృషి చేస్తు, వివిధ ధార్మిక సంస్థలకు మాతృ సంస్థగా ఉంటూ, ఆదర్శంగా నిలిచిన డి.వి.రమణకు గీతా రత్న పురస్కారం లభించడం అభినందనీయమని పలువురు ధార్మిక సంస్థల ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ ధార్మిక సంస్థలకు వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, అంకితభావంతో, క్రమశిక్షణతో, నమ్మిన సిద్ధాంతం కోసమే జీవిస్తున్న వ్యక్తి అని కొనియాడారు. చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద మాట్లాడుతూ సమాజంలోని అన్ని రంగాలలో సేవలందిస్తున్నటువంటి వారికి అవార్డులు, రివార్డులు, పురస్కారాలు ఇస్తున్నారు కానీ ధార్మిక సేవ చేస్తూ సమాజంలో శాంతి సుస్థిరతలకు, సమైక్యతకు పాటుపడుతున్న వ్యక్తులను గుర్తించి, గౌరవించి, సన్మానించు కోవాలనే స్పృహ సమాజంలో కొరవడిందని, ఆ పనికి కర్నూలు గోదాగోకులం, ఆవోపా తదితర సంస్థలు ముందుకు రావడం అభినందనీయ మన్నారు. గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, మాట్లాడుతూ భక్తునికి చేసే సన్మానం భగవంతునికి చేసినట్లేనని, ఇటువంటి గొప్పవ్యక్తికి సన్మానం చేసే అవకాశం కలగడం గోదాగోకులం భాగ్యమని అన్నారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టి.సి.మద్దిలేటి, గణేశ్ ఉత్సవసమితి అధ్యక్షులు డాక్టర్ మోక్షేశ్వరుడు, శ్రీసీతారామకళ్యాణ మహోత్సవ సమితి సభ్యులు నాగోజీరావు, మహాబలేశ్వర్, జగన్నాథ గుప్త, ఇల్లూరి రమణ, సింహాద్రి రమేశ్ మరియు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు డి.వి.రమణను కర్నూలు జిల్లా ధార్మిక సంస్థలకు మార్గదర్శి అని కొనియాడారు. తదనంతరం దుశ్శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు.

# చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేయాలి



### టెక్కలి వెంకటేశ్వరస్వామి ఆలయంలో తిలక్ దంపతుల హెూమం

**శ్రీకాకుళం, సెప్టెంబరు 28 (నిఘా న్యూస్):** చంద్రబాబు నాయుడు చేసిన పాపాలను ప్రక్షాళన చేయాలని కోరుతూ టెక్కలిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్,భార్గవి దంపతులు,వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమ గుండం ఏర్పాటు చేసి హెూమం పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని అసలు వాడలేదని అయినప్పటికీ చంద్రబాబు నాయుడు నీచ రాజకీయాలు చేస్తూ జగన్మోహన్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తిరుమల పవిత్రతను లడ్డూను రాజకీయం కోసం చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు వాడుకుని శ్రీవారిని అపవిత్రం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు పాపాలు బయటకు రావడంతో టాపిక్ ను డైవర్ట్ చేసేందుకు చంద్రబాబు నాయుడు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామిని ఐదేళ్లపాటు పలుమార్లు సందర్శించి,పట్టు వస్త్రాలు సమర్పించారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా దేవుని దర్శించుకుని పాదయాత్ర నిర్వహించారని తిలక్ తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డిని తిరుమల రానివ్వకుండా డిక్లరేషన్ పేరుతో అడ్డుకున్నారని, జగన్మోహన్ రెడ్డిపై దాడులు చేసేందుకు వ్యూహం రచించారని,ప్రజలంతా దీనిని గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు పాపాలు పండే రోజు దగ్గర పడుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు పాపాలను ప్రక్షాళన చేయాలని భగవంతుని కోరుతూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఆట్ల రాహుల్ సరోజినమ్మ, నడుపూరు శ్రీరామమూర్తి, రోణంకి ఉమా మల్లేశ్వరరావు, మేరుగ అప్పారావు రాజ్యలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు పేరాడభార్గవి,దుబ్బ వెంకటరావు, పాల వసంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండె పనితీరుపై అవగాహన కలిగి ఉండాలి




### వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ

**ఉప్పల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** గుండె పనితీరు,జబ్బులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే గుండె పరి రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకో గలుగుతారని ఎన్ సి డి ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ మల్లీశ్వరి, పిఓ కౌశిక్ లు అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1990 నుంచి 2018 వరకు గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రాబల్యం 50 శాతంపైగా పెరిగిం దన్నారు. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు చురుకైన నడక, సైక్లింగ్, ఈత వంటి సాధారణ శారీరక శ్రమ, ఆహారంలో కొవ్వు పదార్థాలను తగ్గించడం హెచ్బీఏ1 సీ స్థాయిలను 7శాతం కన్నా తక్కువగా ఉండేలా డయాబె టిస్ ను చూసుకోవడం, ఒత్తిడిని తగ్గించకోవడం వంటి చిన్న, చిన్న జాగ్రత్త లతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవాలని సూచించారు. వాళ్లు రాబిస్ డే సందర్భంగా అవగాహన కల్పించేందుకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సౌసిల్య రాణి, సూపర్వైజర్ సోమేశ్వర్ గౌడ్, సిబ్బంది, ఏఎన్ఎస్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### ఇంటింటికి టిబి సర్వే..

# టిబి నోడల్ అధికారి జయప్రకాశ్

**గద్వాల, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు, జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు సూచనల మేరకు,రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యంలో రాజోలి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది టిబి సర్వే లు చేస్తున్నారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ తెలిపారు. గత వారం రోజులుగా దగ్గు, జ్వరము, ఆయాసము,బరువు తగ్గడం, ఆకలి మందగించటం తదితర లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించడానికి టిబి సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మత్తు పానీయాలు సేవించేవారు,పొగ త్రాగేవారు, రైస్ మిల్లులో పనిచేసేవారు, పత్తి పొలాలలో పనిచేసే కూలీలు, పిండిగిర్నీ దగ్గర పనిచేసే వారు, కారం పొడి మిషన్ దగ్గర పనిచేసే వారు తప్పకుండా గళ్ళ పరీక్ష లను చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారి వివరాలు నమోదు చేస్తున్నారని వారికి మీ వివరాలు చెప్పాలని ఆయన అన్నారు. ప్రతీ రోజూ గళ్ళ డబ్బాలను సేకరించి వారి వివరాలు టిబి ల్యాబ్ రిజిష్టర్ లో నమోదు చేసి టి హబ్ వాహనంలో జిల్లా కేంద్రమునకు తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.జిల్లా కేంద్రము లో ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు నిర్వహించిన తరువాత గళ్ళ పరీక్షలో గానీ, ఎక్స్ రే లో గానీ క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వారికి 6 నెలల వరకు ఉచితంగా టిబి మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.



అందుకుగాను టిబి రోగి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు జీరాక్స్ కాపీలు ఇవ్వాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల 500 రూపాయలు చొప్పున 6 నెలలకు 3 వేల రూపాయలు టిబి రోగి బ్యాంక్ ఖాతా నెంబరు లో జమ చేస్తారని ఆయన వివరించారు. టిబి మందులు క్రమం తప్పకుండా వాడాలని, మందులతో పాటుగా పౌష్టిక ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు, టిబి రోగి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన చెప్పారు. క్షయ వ్యాధి వచ్చినంత మాత్రాన భయ పడవలసిన అవసరం లేదని టిబి మందులు క్రమం తప్పకుండా వాడితే త్వరగా నయం అవుతుందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలియజేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని శనివారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

*-రామంతాపూర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):*

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుక



**మనోహరాబాద్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పారిశుద్ధ్య కార్మికుల జీతభత్యాలు సరైన క్రమంలో రాలేక పోయినందున ముప్పిరెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచి నరాల ప్రభావతి పెంటయ్య వీరి అవసరాలను గుర్తెరిగి దసరా కానుకగా వీరికి కావలసిన నిత్యవసర వస్తు సమగ్రని పారిశుద్ధ్య సిబ్బందికి అందజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవ వర్ణాతితమని ఒకవేళ వీరి లేని పక్షంలో గ్రామం పూర్తిగా అపరిశుభ్రంగా ఉండిపోయి పారిశుద్ధం కుంటుపడు తుందని వీరి సేవా నిరతికి ఏమిచ్చినా రుణం తీర్చు కోలేనిదని ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య పారిశుద్ధ కార్మికుల సేవలను కొనియాడారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత




**ఉప్పల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ చిల్కానగర్ డివిజన్ రామ్ నగర్ కాలనీ సంబంధించిన ఎన్. యాదగిరి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని చిల్కానగర్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ.2.5 లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, మంచాల రఘు, శ్రీరాములు, ముదిగొండ పాండు, కిరణ్ పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కాలనీ లో కాంగ్రెస్ నేతల పర్యటన




**మల్లాపూర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా గత 30 సంవత్స రాలుగా ఉన్న ప్రధాన డ్రైనేజీ సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వారి సహకారంతో అతిత్వరలో సమస్యని పరిష్కరిస్తామని సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, సురేష్ గౌడ్, రాజ్ కుమార్, మహేష్, అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భాను చందర్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శేఖర్ బాబు,రవికుమార్, అసోసియేషన్ సభ్యులు, స్థానిక వాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు... ప్రగతి చక్రం పురస్కారాలు



**మేడ్చల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు నిర్వహించారు. ఆగస్ట్- 2024 నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్ ఉద్యోగులకు కూకట్పల్లి డివిజన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కవిత శాలువ, ప్రసంశా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత, డిఎం ఆఫీస్ సూపరింటెడెంట్ టి. సత్య నారాయణ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**తూప్రాన్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని 6వ వార్డు ట్రెండ్స్ వీధిలో నూతన సీసీ రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ నిధుల ద్వారా 10లక్షల రూపాయలతో 6వార్డులో నూతనంగా సిసి రోడ్డు పనులు చేపట్టామన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో సీసీ రోడ్డు లేని ప్రాంతాలను గుర్తించి నూతనంగా సిసి రోడ్లు వేసి వార్డు ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతిరవీంద్ర గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, చింత రవీందర్ రెడ్డి, కోడిప్యాక నారాయణగుప్తా, బాణాపురం రాజు, మామిడి వెంకటేష్, మేనేజర్ రఘువరన్, నాయకులు నాగరాజు గౌడ్ పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం.. రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా ప్రవల్లిక

### నియామక పత్రం అందజేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళి



**షాద్ నగర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమార్తపు మురళి, బొమ్మ ప్రవల్లికను రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ప్రవల్లిక మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నియమావళికి లోబడి పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం అభివృద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమములో నిబద్ధతతో పాల్గొని సంఘ పటిష్ఠతకు కృషి చేస్తానని తెలిపారు.

## మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి

### తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ హేమలత గౌడ్



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ హేమలత అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల జెన్నాయి గూడ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, శ్రీనగర్ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ బరిగెల హేమలత ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చైర్మన్ ను సన్మానించారు. ఆలయ పూజారులు ఆశీర్వచనం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తుక్కుగూడ మునిసిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, నాయకులు జె. మాధవ రెడ్డి, ఎడ్ల శ్రీశైలం, రచ్చ నవీన్, పిట్టల శ్రీశైలం, జోగు శివరాజ్, యాదయ్య, కటికల ఆంజనేయులు,బరిగెల శ్రీధర్ గౌడ్, రవి, షాపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## షహిద్ భగత్ సింగ్ కు విద్యార్థుల నివాళులు



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** దాస్య శృంఖలాల విముక్తికై ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, ఉరికంబం పై గర్జించి, ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించిన విప్లవకారుడు షహిద్ భగత్ సింగ్ అని రంగారెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్, జల్పల్లి బీజేవైఎం నాయకుడు నాగార్జున అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ప్రభుత్వాలే అధికారికంగా భగత్ సింగ్ జయంతి, వర్ధంతులను నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. పార్లమెంటు భవనంలో భగత్ సింగ్, సుఖ్ దేవు, రాజగుర్ విప్లవకారులు 1929 ఏప్రిల్ 8 న బాంబులు విసిరారు. "వందేమాతరం" "విప్లవం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో వారు నిర్బంధింపబడ్డారన్నారు. 1930 మార్చి 23 న భగత్ సింగ్, రాజగుర్, సుఖ్ దేవ్ లకు ఉరిశిక్ష విధించారన్నారు. చిరునవ్వుతో పోటీపడుతూ ఆ ముగ్గురు ఉరికంబాలనెక్కి అమరులయ్యారన్నారు. విప్లవ జ్వాల ఆరలేదన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ సోనీ బిజెపి నాయకులు నవీన్ గౌడ్, వెంకటేష్, భరత్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.


# నెలకో సారి.. రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

- గౌతజి గూడెంలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- కుల వివక్ష సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూడాలి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు అవుతున్నది ఇలాంటి కుల వివక్ష సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉన్నత అధికారులైన ఆర్డీఓ డిఎస్పిలకు సూచనప్రాయంగా తెలిపారు. గ్రామ గ్రామాన కులాలకు మతాలకు అతీతంగా సామూహిక భోజన పంక్తిని ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమానికి విచ్చేసి సహా పంక్తి భోజనంలో పాల్గొంటానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో ఇటీవల కుల వివక్ష అనే సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నానని మాదిగలను వారికి హక్కుగా ఉన్న డప్పు హక్కును కొట్టకుండా అడ్డుకున్న కొన్ని అగ్ర వర్ణాల కులాల వారు అనుసరించిన కుల వివక్ష విధానం ఏదైతే ఉందో అది పూర్తిగా భారత రాజ్యాంగానికి విరుద్ధమని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపోద్ఘాటించారు. అంతేకాకుండా ఎక్కడైతే వెసులు బాటుతనం అంటరానితనం ఎక్కువగా ఉంటుందో అక్కడ విద్య వేత్తలు కల్పించుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సిద్ధాంతాన్ని చాటి చెప్పాలని బోధించు సమీకరించు పోరాడు అనే సిద్ధాంతంతో వక్తలు ముందుకు పోవాలని అవగాహన లేని వ్యక్తులకు ఇది అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. గౌతోజిగూడలో జరిగిన సంఘటన తెలియగానే ఒకలాంటి దిగ్భ్రాంతికి గురయ్యానని, ఇలాంటివి ఇంకా ఉన్నాయా అని నాకు నేనే విస్మయం చెందానని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ఇకమీదట పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజ్యాంగంలోని వివిధ అంశాలైన రాజ్యాంగ హక్కులు పౌర హక్కుల పేరుతో సభలను ఏర్పాటు చేసి వివరించాలని తెలిపారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపై ఇదివరకే ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు అయిందని ఇంకెవరు దోషులు ఉన్న తక్షణమే వారిని పట్టుకొని రిమాండ్ కు తరలించాలని అధికారులకు ఆదేశించారు. ఇదే విషయంపై మెదక్ లోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో వివరిస్తూ తగిన చర్యలు తీసుకునే విధంగా వారికి వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కుల వివక్ష సంఘటన ద్వారా మానసికంగా శారీరకంగా కృంగిపోయిన మాదిగ కులస్తులను ఓదార్చారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ కమిటీ మెంబర్స్, రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి, డిఎస్పి వెంకటరెడ్డి, సిఐ రంగాకృష్ణ, ఎస్సై సుభాష్ గౌడ్, ఎమ్మార్వో ఎంపీడీవో, వివిధ అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ ధ్రువపత్రాల పంపిణీ



**తూప్రాన్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలనలో అభయహస్తం మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల ధ్రువపత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యతగా ప్రజాపాలనలో అభయ హస్తం మహాలక్ష్మి పథకానికి అందించే ఉచిత వంట గ్యాస్ కు 500 రూపాయల ఉచిత వంటగ్యాస్ సబ్సిడీ ద్వారా మున్సిపాలిటీ మొత్తంలో 2852 మహిళలకు మంజూరు కాగా, శనివారం 168 మహిళలకు ధృపత్రాలను లబ్ధిదారులకు అందించామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్ ను అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం లక్ష్యం మహిళా సాధికారత ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడానికి, కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని అందించడానికి, ఈపథకాన్ని అమలు పరుస్తున్నామన్నారు. లబ్ధిదారుల కుటుంబాలకు గత మూడు సంవత్సరాలుగా సగటు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్లు పరిమితం చేయబడతాయన్నారు. ఈరోజు వరకు మీకు అర్హత అన్నదాని ప్రకారం సిలిండర్లను వినియోగించు కోవచ్చునన్నారు. సబ్సిడీ వ్యత్యాసం మొత్తం డిబిటి ఆధారిత ఆన్లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి,మామిడి వెంకటేశ్, రవీంద్ర గుప్తా,రఘుపతి,కాంగ్రెస్ యూత్ పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్, నాయకులు గుర్రం రాములు,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుతోనే పేదల తలరాతలు మారుతాయి

### పేద విద్యార్థినికి సైకిల్ బహుకరణ



**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థిని అయిన పూస పల్లవి కి శనివారం ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు బెల్లం శ్రీనివాస్ సహకారంతో సైకిల్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా సాయిబాబా దేవాలయం చైర్మన్ ప్రభాకర్, బ్లడ్ డోనర్స్ గౌరవ సలహాదారు ఖాజాపాషా లు విచ్చేసి మాట్లాడుతూ ఈ అకాడమీలో కస్తూర్బా పాఠశాలయందు పదవ తరగతిలో ఉత్తీర్ణులై ఎక్కువ మార్కులు సాధించగలిగిన ఇద్దరు విద్యార్థులకు బహుమానం అందచేస్తామని ప్రభాకర్, ఖాజా పాషా హామీనిచ్చారు. అంతేకాకుండా పేదవారి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమేనని అందువలన విద్యార్థులు చదువుమీద ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, మల్యాల పవన్, చామర్తి కిషోర్,రాజేందర్, రాకేష్, రెడ్డి రామ్,కె.ప్రశాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మడే అరుణ, ఉపాధ్యాయసిబ్బంది శ్రీదేవి, రమాదేవి, స్వరూప, విజయ, వరలక్ష్మి, కౌసల్య,రమ్యకృష్ణ, రేఖరాణి,నాగలక్ష్మి పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో భగత్ సింగ్ జయంతి వేడుకలు




**బోడుప్పల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడని అన్నారు. ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని, భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలన్నారు. చరిత్రకారుడు కె.ఎస్.ఫణిక్కర్ ప్రకారం భగత్ సింగ్ భారత దేశంలో ఆరంభ మార్క్సిస్ట్ అని అన్నారు. భగత్ సింగ్ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపన సభ్యుల్లో ఒక్కడు. భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. హిందుస్థాన్ గణతంత్ర సంఘంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనతి కాలంలోనే అందులోనే నాయకుల్లో ఒక్కడుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందుస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘం గా మార్చాడన్నారు. భారత్, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైల్లో 64 రోజులు నిరాహార దీక్షలు చేపట్టాడు. లాహెూర్ లో పోలీస్ ఆఫీసర్ హత్యలో పాల్గొన్నందుకు భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖదేవ్ లను 24 మార్చి 1931లో ఉరిశిక్ష విధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కే.మహాలక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, అధ్యక్షులు ఉప్పల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి.నాగరాజు, ఇస్తారి, బొందయ్య, పి.ఆండాలు, నర్సమ్మ, జయమ్మ, ఆర్టీసీ కార్మికులు భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** భరతమాత ముద్దుబిడ్డ, భారతదేశ స్వాతంత్రం కోసం 21 సంవత్సరాల వయస్సు, నూనూల మీసాలతో ఉరికంబాన్ని సైతం ప్రేమగా ముద్దాడి వీరమరణం పొందిన షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవల్లి వార్డు కార్యాలయంలో భగత్ సింగ్ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గౌడవల్లి మాజీ సర్పంచ్ జి .సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ వినోద్ గౌడ్, గ్రామ మాజీ కో ఆప్షన్ సభ్యులు డి గోపాల్ గారు, మాజీ వార్డు సభ్యులు, పి.మురళి గౌడ్, గువ్వ ప్రభాకర్ ముదిరాజ్, జీవి జీవన్ రెడ్డి గారు, నాయకులు రమేష్ గౌడ్, హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలి




### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**మేడిపల్లి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. మూడు సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్, నాయకులు వెంకట్, రాము, బన్నీ, మనోహర్, ఆదర్శ్, శశిధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చివేతలు అన్యాయం

### బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే కాలేరు



**గోల్నాక, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని న్యూ తులసీరామ్ నగర్ (లంక) బస్తీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పర్యటించి హైదరాబాద్ బాధితులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పేదలు, మధ్య తరగతి నిర్మించుకున్న నివాసాలపై ప్రతాపం చూపడం సరికాదని,కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో సామాన్య ప్రజల్లో భయం సృష్టిస్తోందని పేర్కొన్నారు.సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ కబ్జాదారులకు, ల్యాండ్ మాఫియాలకు, పైరవీకారులకు అండగా ఉంటూ పేదలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని, పేదల ఇళు కూలగొట్టి వారి బతుకుల్లో మట్టికొట్టే దుర్మార్గానికి ఒడిగట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమయంలో అవసరమున్నా ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటానని నిర్వాసితులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# అడ్డగూడూరు సహకార సంఘ సమావేశం

## హాజరైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శనివారం చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశంనిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటేశ్వర్లు ఆర్థిక సంవత్సరం వార్షిక జమ ఖర్చుల గురించి చదివి వినిపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ రైతుల పంటల కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి రైతులకు ప్రాథమిక సహకార సంఘాలు వారధిలగా పనిచేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. సర్వసభ్య సమావేశం జరుగుతుండగానే అధికారులకు ఫోన్ చేసి అడ్డగూడూరు ప్రాథమిక సహకార బ్యాంకు అభివృద్ధికై కోటి 50 లక్షల రూపాయలను అమలు చేయించారు. అడ్డగూడూరు మండలం ధర్మారం బిక్కేరు వాగులో ఐదు చెక్ డ్యాములు పూర్తి చేశానన్నారు. జానకిపురం బికేరు వాగులో కూడా చెక్ డ్యాం నిర్మిస్తానన్నారు. తను ఎమ్మెల్యే కాకముందే అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామంలో 25 కోట్లతో గిడ్డంగుల గోదాం కట్టించడం జరిగిందన్నారు. అడ్డగూడూరు మండలానికి త్వరలో బునాది గాని కాలువ తీసుకొచ్చే బాధ్యత నాదన్నారు. తుంగతుర్తి లో కొత్త మండలాలుగా ఏర్పడిన మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అతి త్వరలో సొంతభవనాలు ఏర్పాటు చేసే బాధ్యత నాదన్నారు. ఈ వర్షాకాలం సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున ప్రతి రైతు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వము నిర్వహిస్తున్న సంఘాల వద్దనే వడ్లను విక్రయించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగాచారి. కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సైదులు, బాలెంల సాగర్, లక్మయ్య,గంగయ్య,శ్రీను, శ్రీశైలం, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు బ్యాంక్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్ అకాడమి చొరవతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ నిబంధలు ప్రకారం అయిదు సంవత్సరాల గుర్తింపు కలిగిన జర్నలిస్టుల నుండి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం చేపట్టింది. అందులో బాగంగా మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలో గత రెండు రోజులుగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దారఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్బంగా ప్రెస్ క్లబ్ నాయకులు సీనియర్ జర్నలిస్ట్ జార్జ్ విల్సన్ మాట్లాడుతూ సర్కిల్ పరిధి జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాల వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రెస్ అకాడమీకి ఈ సందర్బంగా మల్కాజిగిరి జర్నలిస్టుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వాయుపురిలో జరిగిన కార్యక్రమంలో బాలాజీ గౌడ్, గిరి గౌడ్, అక్కల రాజు గౌడ్, మహేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, మురళీ యాదవ్,పాండు గౌడ్, అనబత్తల రమేష్, సువర్ణ, గడ్డమీద సాయికుమార్, శివకుమార్, తుపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతను.. బాధ్యతగా అలవరచు కోవాలి

## గ్రామ పంచాయతీ కార్యదర్శి రమదేవి



**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ వంతుగా చేయూతను అందించాలని ఏటూరు నాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమదేవి కోరారు.స్వచ్ఛదనం పరిశుభ్రత పచ్చదనం వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలో దోమలు ప్రబలకుండ గ్రామపంచాయతీ సిబ్బందితో వీధివీధినా స్ప్రే చేయించడం జరిగిందని, సిబ్బందితో నిత్యం ప్రతిరోజు సైడ్ డ్రైనేజీలలోని, చెత్తాచెదారాన్ని తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ లోకి తరలిస్తున్నామని రమాదేవి అన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రత కోసం తడి పొడి బుట్టలు పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని ప్రజలు సద్వినియోగం చేస్తూ ఉండాలని,ఇంటింటా తిరుగుతూ గృహిణుల వద్దకు వెళ్లి చెప్పడం జరుగుతుందని, స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా అమ్మ పేరట ఒక మొక్కనాటి పెంచేందుకు కృషి చేయాలని, ప్లాస్టిక్ వంటి వస్తువులను నిషేధించాలని ఆమె కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాల బాటలో యువత పయనించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** సర్దార్ భగత్ సింగ్ బాటలో యువత పయనించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూఆర్ మెట్ మండలం, పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు సర్దార్ షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను నేటి యువత చదువుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణకై ఉద్యమించాలని దేశ భవిష్యత్తు నేటి యువకుల చేతిలో ఉందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి ఎంతోమంది యువత ప్రాణాలను తృణప్రాయంగా వదిలారనే విషయం ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని, యువత మాదకద్రవ్యాలు వైపు చూడకూడదని విద్యా ఉపాధి రంగంలో ముందుండాలని భగత్ సింగ్ ఆశయాల బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లేని మధు, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆఫీస్ బేరర్స్ సంజీవ్, గణేష్, నాగరాజ్, వీరేష్, నరేష్, శంకర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో లోక్ అదాలత్ విజయవంతం

## 743 కేసుల పరిష్కారం



**షాద్ నగర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** శనివారం షాద్ నగర్ పట్టణ కోర్టు కాంప్లెక్స్ లో లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి పిలుపు మేరకు పోలీస్ యంత్రాంగం పూర్తిగా స్పందించి, న్యాయవాదుల సహకారంతో కక్షిదారుల మధ్య రాజీకుదిర్చి 743 కేసులను పరిష్కారం చేశారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ కేసుల శాశ్వత పరిష్కారం దిశగా జరిగిన లోక్ అదాలత్ లో మొత్తం 743 కేసులు పరిష్కరించబడగా అందులో 9 బ్యాంక్ కేసులు 17.21 లక్షల రూపాయలకు సెటిల్మెంట్ కాగా, 240 క్రిమినల్ కేసులు పరిష్కరించబడగా, క్రిమినల్ కేసులకు సంబంధించి జరిమానాగా 4.94 లక్షలు వసూలు కాగా, 489 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 9,18,750 రూపాయల జరిమానాలు విధించబడ్డాయి. లోకదాలత్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, న్యాయవాదులు కష్టపడి అత్యధిక కేసులు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన అడిషనల్ జిల్లా జడ్జిలు శ్రీనయ్య విశ్వంత్ దిలీప్ రావు లతో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూరజ్ సింగ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధీరజ్ కుమార్ దవేరా, షాద్ నగర్ పట్టణ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొ.పిఎంకె రెడ్డికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు




**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** గుండె జబ్బులు తగ్గించేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం, నడక ప్రతినిత్యం అలవాటు చేసుకోవాలని ప్రముఖ కార్డియాలజిస్ట్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాల కార్డియాలజీ హెచ్ఓడి ప్రొ.డా.పి.కృష్ణ మాలకొండ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇండక్షన్ ప్రోగ్రాం, ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే.లక్ష్మణ్ నాయక్ నూతనంగా డిగ్రీలో ప్రవేశించిన విద్యార్థులకు క్రమశిక్షణ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు-2024ను ప్రొ.డా.పిఎంకె రెడ్డికి టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రదానం చేశారు. డా.ఎన్.వనీత, డా.మీనాక్షి, డా.అరవింద్, డా.వెంకటేశ్వర్లు, సూర్య, శ్రీధర్ రాజ్, బత్తుల హేమంత్, మెడికల్ కళాశాల కార్డియాలజీ పీజీ విద్యార్థులు పాల్గొని సీఎంకే రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు.



అంబర్ పేట్ పటేల్ నగర్ లోని బూత్ నంబర్ 125లో బిజెపి నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యశ్వంత్, లతీష్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):*

# గోతిలో దిగబడిన టిప్పర్ భారీగా ట్రాఫిక్ జాం



**బాగ్ అంబర్ పేట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ శివం రోడ్ లోని అజాం కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై ఉన్న మ్యాన్ హోల్ శనివారం ఒక్కసారిగా పొంగిపోయి రోడ్డుపై గోతి ఏర్పడింది. అదే సమయంలో అటువైపు వచ్చిన టిప్పర్ లారీ గోతిలో దిగబడి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ మేరకు సమాచారం అందుకున్న జిహెచ్ఎంసి, జలమండలి, ట్రాఫిక్ అధికారులు అక్కడికి చేరుకొని టిప్పర్ లోని ఇసుక బయటకు తీసి దానిని గోతిలోంచి బయటకు తీసి ట్రాఫిక్ రాకపోకలను పునరుద్ధరించారు. సంఘటన స్థలాన్ని కార్పొరేటర్ పద్మ, సీనియర్ నాయకులు బి.వెంకట్ రెడ్డి మిరియాల శ్రీనివాస్,డీజీఎం విష్ణువర్ధన్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

# అమ్మవారి దేవాలయానికి ఎనిమిది లక్షల చెక్కు

## దేవస్థాన సేవా సమితి ప్రతినిధులకు అందజేసిన మాజీ ఎంపీ విహెచ్



**అంబర్ పేట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా అంబర్ పేట్ మహంకాళి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.8 లక్షల చెక్కును మాజీ ఎంపీ.వి.హనుమంతురావు దేవస్థాన సేవా సమితి ప్రతినిధులకు శనివారం అందజేశారు. దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో రానున్న దసరా నవరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించాలని విహెచ్ ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ గౌడ్ దుర్గాప్రసాద్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ శంకర్ గౌడ్, బింది మల్లికార్జున్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, చెంగాలి సుధాకర్, దోమకొండ కిషోర్, గిరిధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, పంజాల మహేందర్ గౌడ్, రావుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి నూతన సభ్యత్వం పొందిన సభ్యులు ఆదివారం సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని దేవస్థాన సేవా సమితి సభ్యులు కోరారు.

## డిఎస్పిని సన్మానించిన యాంటీ కరప్షన్ కమిటీ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నూతన డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర బాబుని నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ టీం మర్యాదపూర్వకంగా కలిశారు. నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ రాజేష్ శుక్లా కేంద్ర ప్రధాన కార్యదర్శి రోజా షేక్ ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న ఆదేశాల మేరకు కలవడం జరిగింది. ఆంధ్ర టీం తరఫున శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఉపేంద్ర బాబు మాట్లాడుతూ నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా టీం అవినీతి నిర్మూలనలో తమ పాత్ర కీలక మన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ వైస్ చైర్మన్లు టీ జే ప్రకాష్ రావు,సుబ్బారెడ్డి , కర్నూలు జిల్లా చైర్మన్ ఛాయా వీరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మసీదు నిర్మాణానికి 50 వేల సాయం

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



**చింతూరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** చట్టి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి గాను తన వంతు సాయంగా వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం చట్టి ముస్లిం సహోదరులకు 50 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ అలవాట్లు, దయాగుణం, దానగుణం, సహనం వంటి మంచి గుణాలను మనుషులకు అందించే ఒక మంచి గ్రంథాలయం నడవడికను మార్చి దైవం వైపు మనిషిని నడిపించే ఒక దేవాలయం మసీదు అని ఆయన తెలిపారు. మసీదు నిర్మించి అందులో ప్రతిరోజు 5 పూటల నమాజు చదివినప్పుడే మనం నిర్మించుకున్న మసీదుకు విలువ విశిష్టతలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ముస్లిం సహోదరుడు నమాజ్ ప్రార్ధనలకు హాజరై తన వంతు కర్తవ్యంగా మసీదు అభివృద్ధి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెకె సి ట్టి ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, చట్టి గ్రామస్తులు జీలని, ఛాన్ భాష, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.



మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాను అంబర్ పేట నియోజకవర్గం విశ్వకర్మ సంఘం ఆహ్వానిస్తుంది.గోల్నాక కమలానగర్ లోని తమ సంఘానికి చెందిన( సర్వే నంబర్ 69, టీఎస్ నంబర్ 45) 27 గుంటల స్థలాన్ని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇచ్చి హైడ్రాకు సహకరించాలని నిర్ణయించినట్లు సంఘం నాయకుడు సంజీవ చారి తెలిపారు. నష్టపరిహారం కింద తమ సంఘానికి వేరే ప్రాంతంలో స్థలాన్ని కేటాయించాలని విశ్వకర్మ సంఘం ప్రభుత్వానికిఆయన విజ్ఞప్తి చేశారు.

*-గోల్నాక, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):*

# పాఠశాలకు సామగ్రి అందించిన జాయ్ అలుక్కాస్




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలకు జాయ్ అలుక్కాస్ జ్యూవెల్లరి సంస్థ భారీ వస్తు సామగ్రి అందించారు. శనివారం ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంస్థ మేనేజర్ ఫిస్ వర్గీస్,ఫ్లోర్ మేనేజర్ నితిన్ కలిసి విద్యార్థులు కూర్చోవడాని అవసరమైన కార్పెట్లు,కుర్చీలు సౌండ్ సిస్టమ్స్ బాక్సులు, బోర్డులు ఆరు తరగతి గదుల కిటికీలకు మెష్ లు సుమారు రెండు లక్షల విలువగల వస్తువులు బహుకరించారు. అనంతరం స్కూల్ హెడ్ మాస్టర్ రాధ పద్మజ మాట్లాడుతూ ఇట్టి సామగ్రిని ఉపయోగించుకొని ఇష్టపడి చదువుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రావు, సీతాలక్ష్మి,( శీనివాస్, సిద్దయ్య విజయలక్ష్మి, సుధారాణి,గోవింద్,లక్మప్ప, విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ సభ్యులు



**సిద్ధిపేట, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి శివారులో ఉన్న కె జి బి వి, జిల్లా సమీపంలో ఉన్న తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని, శనివారం ఆయా పాఠశాలల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, జ్యోతి, భారతి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారం తయారు చేయు గది, పరిసరాల శుభ్రత, ఆహారం తయారు చేయుటకు ఉయోగిస్తున్న సరకుల నాణ్యత ఎలా ఉందని వంట సిబ్బందితో మాట్లాడి పరిశీలించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి ఆహర నాణ్యత గురించి అరాతీశారు. ఆరోగ్య%శీ% కోసం తీసుకుంటున్న చర్యలు, వైద్య పరీక్షల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. కౌమార దశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యాంగా ఉంటారని తెలిపారు. ఏవైనా లోటు పాట్లు ఉన్నట్లైతే పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థులకు తప్పకుండ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు.

# మానవత్వం చాటుకున్న చిర్రగూడూరు గ్రామస్తులు

## మృతుని కుటుంబానికి నగదు సాయం



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ గ్రామాని చెందిన షేక్ మోసిన్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించిన మృతుని కుటుంబానికి అదే గ్రామానికి చెందినగ్రామస్తులు మానవత దృక్పథంతో 31, 500 రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిత్తలూరు హనుమంతరావు, మాజీ సర్పంచి రమేష్, కూటికంటి రమేష్, చిత్తలూరు అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మందుల సోమయ్య, చిత్తలూరు కృష్ణ, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడారి ఉపేందర్, బూతు అధ్యక్షులు శిల లింగమల్లు, చిత్తలూరు వెంకన్న, దర్శనాల యాదగిరి, ఖమ్మం పార్టీ నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ రాబిస్ డే సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజనగరం నందు శానిటరీ వర్కర్సు ప్రోల్స్ ప్రోసాల్టిక్ గా మొదటి డోస్ ఏ ఆర్ వి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి రాం భాస్కర్, డాక్టర్ సిహెచ్ వెంకటలక్ష్మి, సిహెచ్ఓ కృపా బాయ్ అమ్మ, ఎం పి హెచ్ ఎస్ ఎన్వివి రమణ, హెచ్వి రత్నకుమారి స్టాఫ్ నర్సు సునీత, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

*-కోరుకొండ, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):*

## నేడు మాల మహానాడు సమావేశం: శివయ్య





**వీరేరం/వాల్మీకిపురం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** వాల్మీపురం మండల కమిటీని 24వ తేదీ కొన్ని పంచాయతీల మాత్రమే సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగిందని. మిగిలిన పంచాయితీలకు కూడా కమిటీలు వేసి ఆదివారం స్థానిక వాల్మీపురం ఆర్ఎంఎం ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కమిటీ, రాయలసీమ కమిటీ, జిల్లా కమిటీ, డివిజన్ కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక చేయడం జరుగుతుంది. ఇతర కారణాల వలన గతంలో వేసిన కమిటీని రద్దుచేసి ఆదివారం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరుగుతుందని మాల మహానాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య శివయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ సాయం



**వలిగొండ, సెప్టెంబరు 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో మూడు రోజుల క్రితం అకస్మాత్తుగా సర్వి బిక్షపతి కుమారుడు సర్వి కిరణ్ కుమార్ మృతి చెందడంతో బిఆర్ఎస్ గ్రామ శాఖ తరపున 11,%శ్రీ% వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, కందటి ఎల్లారెడ్డి,బీమగాని మచ్చగిరి, తుమ్మల ధర్మారెడ్డి, నలబోలు ఎల్లయ్య, నల్లబోలు నరసింహ, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కోడి మాల వెంకట్ రెడ్డి, రాచమళ్ళ ఆంజనేయులు, కుండే స్వామి, సర్వీ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారునికి ప్రశంసా పత్రం



**వలిగొండ, సెప్టెంబరు 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించాలని చేసిన పోరాటంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరు సంవత్సరాల నుండి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా బాధ్యతను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ శనివారం గుర్తింపు, ప్రశంసా పత్రం అందుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### సిపిఐ మండల కార్యదర్శి కొండలరావు



**మధిర, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధి మడుపల్లి అజయ్ భవనం వద్ద శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్ తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టారని అన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ ఇచ్చిన నినాదం ఇప్పటికీ లక్షల గొంతుల స్వరంగా మారు మోగుతోందని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, సిపిఐ మడుపల్లి శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, జల్లా బ్రహ్మం, రంగు నాగకృష్ణ, కామేశ్వరరావు, భాస్కరరావు, రామారావు, ఊట్ల రామకృష్ణ, నరసింహారావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### మూసి పరివాహక ప్రాంతంలోని..

# ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదు

### ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



**రామంతాపూర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** హైడ్రా భయంతో ఉన్న రామంతపూర్ మూసి పరివాహక ప్రాంతంలోని కేసీఆర్ నగర్, కేటీఆర్ నగర్,బాలకృష్ణ నగర్ ప్రాంత ప్రజలకు భరోసాగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, గడ్డం సాయి, నరసింహరెడ్డి ఆధ్వర్యంలో భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు బీజేపీ అండగా ఉంటుందని కలిసి కట్టుగా ఉండాలంన్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఓట్ల నుండి గతంలో ఎంపీగా గెలిచిన సిఎం రేవంత్ రెడ్డి, బాగోగులు చూడకుండా ఇక్కడి ప్రజలు ఇండ్లను కూల్చే కుట్ర చేయడం అన్యాయమని అన్నారు. అనంతరం రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ మూసి ప్రక్షాళన అంటూ హైడ్రా పేరుతో ఇక్కడ ఇడ్లను కూల్చే ప్రయత్నం చేస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో పేదలకు ఒక న్యాయం, మీ సోదరుడు, మీ పార్టీ లీడర్లకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. బొగస్ మాటలతో సిఎం అయిన రేవంత్ రెడ్డి 9 నెలలు పూర్తయిన ఆరు గ్యారెంటీలు అమలుకు చేయలేదు, మీలెక్క మేము అంత పెద్ద కాకపోయినా మా పిల్లలు పెద్ద కావాలని ఊళ్లోని భూమిని అన్ని అగ్గువకొచ్చిన పట్టాభూమి కొని 20, 30 ఏండ్ల నుండి ఇక్కడి ప్రాంతంలో నివసిస్తున్నాము. మా బాగోగులు చూడు కానీ మా ఇండ్లు కూల కొట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కు గురైన విద్యార్థికి వైఎస్ జగన్ భరోసా

### విద్యార్థి సమస్యను జగన్ దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీపీ సుంకర



**గోకవరం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన కోసిన ప్రసన్నకుమార్ సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుండగా క్యాన్సర్ బారిన పడ్డాడు.వైద్యం చేయించుకోవడానికి వారి ఆర్థిక స్తోమత సరిపోక బాధితుడు గోకవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబు ను ఆశ్రయించారు. సమస్యను తెలుసుకున్న ఎంపీపీ బాధితుడిని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వద్దకు తీసుకుని వెళ్లి, సమస్యను జగన్ కు తెలియపరిచారు.బాధితుడు జగన్ కు సమస్యను తెలుపుతూ వైద్యం నిమిత్తం హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రి నందు చేరినట్లు,గత వైసిపి ప్రభుత్వం లో కీమో థెరపీ, బోన్ మారో తెరపీ తదితర చికిత్సలను ఆరోగ్యం ద్వారా పొందానని తెలిపారు. నాలుగు నెలల అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టిందని వైద్యులు నిర్ధారించినట్లు, దానికి చికిత్సగా ఇమ్యునో తెరఫీ తప్ప మరే మార్గం లేదని, ఆ చికిత్సకు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి వర్తించవని, వైద్యానికి 13 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు బాధితుడు జగన్ కు తెలియ పరిచాడు. బాధితుడు ప్రసన్నకుమార్ కు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం అందేలా చూస్తానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బాధితుడికి భరోసా కల్పించినట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు.

# తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**భువనగిరి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం (ఎం)తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేయాలని, తుర్కపల్లి-తిమ్మాపురం గ్రామాల మధ్య అద్వాన్నంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం నాయకులు సల్ల ఐలయ్య అధ్యక్షతన సిపిఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన బాలరాజు,రాజయ్య స్వామి లు మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఒకపక్క వలిగొండకు మరో పక్క ఆత్మకూరుకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు అధ్వానంగా మారిన మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని తుర్కపల్లి నుండి తిమ్మాపురం వరకు అధ్వానంగా మారిన బీటి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు తుర్కపల్లి నుండి సర్వేపల్లి వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన మెటల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హులై రేషన్ కార్డు లేని పేదలందరికీ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ధాన్యానికి క్వింటాల్ కు మూడు వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం శాఖ కార్యదర్శి వెల్మకన్నె బాలరాజు మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ నాయకులు పలుసం స్వామి, రాధారపు మల్లేశం, బద్దం మల్లారెడ్డి, సల్ల రాజయ్య, పలుసం మచ్చ గిరి, ముంతస్వామి, తుమ్మల నర్సిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, పలుసం చంద్రమౌళి, వట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శి గా పలుసం స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ప్రొఫెసర్ కోదండరామ్



బాలాపూర్ సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్) సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని ఎమ్మెల్సీ ప్రో కోదండా రామ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ఏ పీ ఆర్ గార్డెన్ లో ప్రైవేటు ఉపాధ్యాయులకు జరిగిన సన్మాన కార్యక్రమానికి యు ఎఫ్ టీ డీ సీ ఛైర్మెన్ చల్లా నరసింహా రెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ట్రెస్మా ఛైర్మన్ సిద్దాల బీరప్ప, సెక్రటరీ ఎం ఐ గుల్శని, ట్రేజరర్ మల్లెల శ్రీనివాస్ రెడ్డి, శాలువాతో సత్కరించి మెమోంటో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇచ్చి తమను గుర్తించినందుకు తమకు గర్వంగా ఉందని ట్రెస్మాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది, వారికి అత్యుత్తమ భవిష్యత్తు ఇచ్చేందుకు నిస్వార్థంగా పడే తపన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మ వైస్ ప్రెసిడెంట్, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో పూర్తయిన సర్వే

- రివర్ బెడ్ లో ఉన్న కట్టడాలకు మాత్రమే మార్కింగ్
- బఫరోజోన్ జోలికి వెళ్లని అధికారులు



**అంబర్ పేట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వే పూర్తి చేశారు. రెండు రోజుల పాటు అధికారులు మూసీ పరివాహక ప్రాంత బస్తీలలో రివర్ బెడ్ పరిధిలోకి వచ్చే కట్టడాలను గుర్తించి మార్కింగ్ చేశారు. మండల పరిధిలోని న్యూతులసీ రాంనగర్(లంక), కమలానగర్, దుర్గానగర్, అంబేద్కర్నగర్ బస్తీలలో కేవలం 28 కట్టడాలకు మాత్రమే అధికారులు మార్కింగ్ చేశారు. ఈ క్రమంలో మూసీ రివర్ బెడ్ పరిధిలో ఉన్నవాటిని మాత్రమే గుర్తించారు. మొత్తం 28 కట్టడాలలో 7 మాత్రమే డబుల్ బెడ్ రూమ్ పొందడానికి అర్హత ఉన్నవిగా తేల్చారు. మిగతా 21 కట్టడాలు కమర్షియల్ కట్టడాలుగా గుర్తించారు. రివర్ బెడ్ మాత్రమే గుర్తించిన అధికారులు బఫర్ జోన్ పరిధిలో త్వరలో సర్వే నిర్వహించ నున్నట్లు తెలిసింది.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం చిత్తాపురం గ్రామానికి చెందిన సర్వి బిక్షపతి కుమారుడు సర్వే కిరణ్(చింటూ) అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించడంతో జై భీమ్ యూత్ అసోసియేషన్ చిత్తాపురం కమిటీ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

*-వలిగొండ, సెప్టెంబరు 28 (నిఘా న్యూస్):*

## తంటికొండలో గిరి ప్రదక్షిణ



**గోకవరం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తిరుపతి లడ్డు కల్తీ విషయంలో రాజకీయాల కతీతంగా హిందువులందరూ ఐకమత్యంగా స్పందించమని పిలుపునిచ్చిన పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు హిందూ దేవాలయాల సంప్రోక్షణలో భాగంగా శనివారం సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి సభ్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రమైన తంటికొండ కొండచుట్టూ గిరి ప్రదక్షిణతో పాటుగా గుడిమెట్లకు పసుపు పూసి కుంకుమ బొట్లు పెట్టుట, విష్ణు సహస్రనామ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షులు అక్షింతల రాజా మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు హిందూ ధర్మానికి హిందూ దేశానికి హానికరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు హిందువులంతా ఐకమత్యంగా స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మార్ని రంగబాబు,గుర్రాల వెంకటేశ్వరరావు, పచ్చిపులుసు సాయి, పుప్పాల శ్రీదేవి కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కొత్తపల్లి సత్యనారాయణ, నంగినీడి రాంబాబు, పిల్లంగోరు పాపారావు, కరిబండి రాజుబాబు, అడబాల నూకరాజు, కొరిపిల్లి అప్పలస్వామి, పువ్వల శ్రీదేవి,మేడిద రమాదేవి,పండూరి చంద్రావతి, అడబాల నూకరాజు సవలం శ్రీనుదొర, పూసల కళ్యాణి, మెంతిరెడ్డి అను తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం గురువు సంధ్య కార్తీక్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, శ్యామలే మీనాక్షి, తాండవ నృత్యకారి, జతుస్వరం, రామాయణ శబ్దం, కృష్ణం కలయసఖి, ముందుక శబ్దం, దశావతార శబ్దం, జయము జయము మొదలైన అంశాలను కళాకారులూ మానస, స్నిగ్ధ హరిణి, అష్మిత, హృతిక, శృతి, చరిత, లాస్య యుక్తిక, ఐశ్వర్య, హంసిని,తీర్థ,లాస్య,కనిష్కమొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ప్రభుత్వ కళాశాల సమస్యలను పరిష్కరించాలి



**బెజ్జంకి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల టిఆర్ఎస్ నాయకులు కోరారు మండల టిఆర్ఎస్ నాయకులు శనివారం జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాలలో ఇటీవల నూతనంగా నిర్మించిన మూత్రశాలను ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించిన మరుసటి రోజు నుంచి తాళాలు వేసి ఉండడం విచారకరంగ ఉందని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని కళాశాలలో తాళాలు వేసి ఉన్న మూత్రశాలలు వెంటనే అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అందుబాటులోకి తేకపోతే కళాశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ వెనకాడ బొమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు బిగుల్ల మోహన్ పెద్దోళ్ల శ్రీనివాస్ నియోజకవర్గ విద్యార్థి నాయకుడు సుదర్శన్ మండల నాయకులు పొట్లపల్లి శివ రాగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజం స్థాపనతోనే.. భగత్ సింగ్ కు అసలైన నివాళి

### ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్



**బెజ్జంకి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** అఖిల భారత యూవజన సమస్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భగత్ సింగ్ 117వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్ పాల్గొని భగత్ సింగ్ ఫొటోకి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల వల్లే దేశం స్వాతంత్రం అనుభవిస్తుందని భగత్ సింగ్ వంటి దేశభక్తులు అమరవీరులు స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకు యువత కట్టుబడి ఉండాలని భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించాడు. బోనగిరి శ్రావణ్ రొడ్డ చరణ్ సంఘం సతీష్ లడే నరేష్ అనిల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన లావుడియా జీవన్ లాల్



**ఖమ్మం, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మాజీ శాసనసభ్యులు బాణోత్ శంకర్ నాయక్ తండ్రి బాణోత్ కేవ్లా నాయక్ ఇటీవల మృతి చెందాడు. శంకర్ నాయక్ స్వగ్రామం ఐన రాపర్తి మండలం బాలాజీ తండాకు ఇన్కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్, శంకర్ నాయక్ తండ్రి మృతుడు కెవ్లా నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అధికారి జీవన్, అజ్మీరా వీరన్న, మాలోత్ విజయ్, వాంకుడోత్ నరేష్, భూక్యా రాంకిషోర్, జరుపల భద్రు నాయక్ తదితులున్నారు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు మామిడాడ విద్యార్థిని



**పెదపూడి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి సంధ్య ఈనెల 26వ తేదీన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీస్ గ్రౌండ్స్ కాకినాడ వారిచే నిర్వహించబడిన డిస్టిక్ స్విమ్మింగ్ పోటీలలో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు కూడా మానసిక వికాసాన్ని కలగజేస్తాయని ప్రభుత్వ పాఠశాల నుండి ఒక అమ్మాయి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక అవడం అనేది చాలా పెద్ద విషయమని ఇటువంటి ప్రతిభగల అమ్మాయిలను గ్రామ పెద్దలు ఉన్నత అధికారులు ప్రోత్సహించాలని పాఠశాల తరపున మేము ఇప్పుడు ప్రోత్సహిస్తూనే ఉంటామని రాష్ట్రస్థాయిలో అర్హత సంపాదించిన సంధ్యకు అభినందనలు తెలియజేశారు. ఆయనతో పాటు పిడి కే తులసి, పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్ వాళ్ళు శిరీష, వైస్ చైర్మన్ దడాల దుర్గ, గొల్లల మామిడాడగ్రామ సర్పంచ్ లంక మున్ని,వైస్ సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, ఎంపీపీ కేత తులసి, కూటమి నాయకులు టీ. శివరామారెడ్డి,జుత్తుక క్రిష్ణ, జత్తుక సూరిబాబు, రావాడ నాగు, మాజీ ఎంపీపీ జుత్తుక సూర్యకుమారి, బి వై ఈ ఓ కాకినాడ కె.వెంకటేశ్వరరావు, పెద్దపూడి ఎంఈఓ సి వి వి సత్యనారాయణ ఎంకి కైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు జి.శ్రీను సుజాత దంపతులకు ప్రత్యేక అభినందనలను తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

### జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ యువతను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ భవనంలో జిల్లా యువజన,క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్సవాలు, సైన్స్ మేళా,యువజన కళకారుల ఎంపిక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానందా చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను, కళను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అంతేకాకుండా యువత స్వామివివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీలేదని ఆయన అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని కోరారు. జిల్లాలోని కళాకారులు తమ కలను ప్రదర్శించడంతో యువజన ఉత్సవాలకు మంచి స్పందన వచ్చిందని కలెక్టర్ దివాకర్ టిఎస్. అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా యువజన క్రీడా అధికారి ఇంచార్జీ తుల రవి, జిల్లా ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెలికాం కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం వెంకటాపురం డివిజన్ పరిధిలోని టెలికాం కాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కాలనీలో ఎదురుకుంటున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రం ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం, పార్క్ టూల్ రూము వంటి కాలనీ అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందిస్తూ తాను త్వరలోనే టెలికాం కాలనిలో పర్యటిస్తానని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని కాలనీ నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, సందీప్, కొండల్ రెడ్డి రవి నవనీత తదితరులు ఉన్నారు.

# డబుల్ ఇండ్లపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు


### అర్హులైన స్థానికులకే ప్రాధాన్యత ఇస్తామన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వార్డ్ 3 మడ్ఫోర్ట్, గాంధీ నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతలలో పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో అవకతవకలు వంటి సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. శ్రీరామ్ నగర్ ప్రజల కోరిక మేరకే ఇక్కడికి వచ్చానని, ముఖ్యంగా కంటోన్మెంట్ నియాజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్, మారెడ్ పల్లి, సిల్వర్ కాంపౌండ్, నారాయణ జొప్పిడి ప్రాంతలలో ఉన్న డబుల్ బెడ్ ఇల్లు నియోజకవర్గంలోని ప్రజలకు మాత్రమే వస్తాయి అని చెప్పారు. ప్రభుత్వం స్థానికేతురులకు ఇస్తుంది అనే వార్త నమ్మొద్దని ఇటువంటి అపోహల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రజలు కూడా డబుల్ బెడ్ రూమ్ విషయంలో మధ్యవర్తులకు, రాజకియా పార్టీ నాయకులకు డబ్బులు ఇవ్వొద్దు అన్నారు. ప్రజలు నేరుగా ఆర్డీఓ, ఏంఅర్ఓ ని కలిసి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తాను ముందుగానే ఆర్డీఓ, ఎంఆర్ఓ ల తో చర్చించాను అన్నారు. స్వయంగా వచ్చి పేదలను ఎంపిక చేసి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అక్టోబర్ 10న బతుకమ్మ, 12న దసరా

### పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను అక్టోబర్ 10వ తేదీన, దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీన నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సద్దుల బతుకమ్మను అక్టోబర్ 10వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై నిర్వహించుకోవాలని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 12వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో రావణాసురుడి దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రకాష్ రావు, ప్రతాప్ గౌడ్, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో ఘనంగా భగత్ సింగ్ జయంతి



**పెబ్బేరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన భగత్ సింగ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసు కోవాలని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు.శనివారం భగత్‌సింగ్ జయంతిని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని స్థానిక సుభాస్ చంద్రబోస్ చౌరస్తా వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్ వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ రామన్ గౌడు,ఈరపాగ ఆంజనేయులు,మోతే రాములు టి.అశ్విని సత్యనారాయణ,మాజీ ఎంపీటిసి సభ్యులు మన్యం,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీష్ రెడ్డి,కొంతం దయాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు దూపం సర్వేస్,శివ పార్వతి, విజయసింహారెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, నరేందర్, సత్యనారాయణ రెడ్డి,వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆల్వాల సాయి తేజ గౌడ్,పాతపల్లి చంద్రశేఖర్, హేమంత్ రెడ్డి, రమేష్ భరత్ కుమార్, గంధం అంజి, టి.శివ, వెంకటరెడ్డి, నరేష్, వినోద్, వెంకటన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్, కురుమూర్తి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మరమ్మతులకు నిధులు మంజూరు



**మధిర, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** మధిర పట్టణంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన గుంటలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యం ఆర్ఓబి మరమ్మతుల కోసం 70 లక్షల రూపాయలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా తెలిపారు.శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం మధిర పట్టణాన్ని పట్టించుకోకుండా మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేసిందన్నారు.ప్రజల్ని దోచుకోవడమే తప్ప మధిర పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు నెలల లోనే స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడుపుటం కోసం పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు.అలాగే మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం 120 కోట్ల రూపాయల నిధులను మండలంలో లింకు రోడ్ల నిర్మాణం కోసం 320 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు.మహిళా సాధికారాతే లక్ష్యంగా ఇందిరమ్మ డైరీ నిర్మాణం చేయటం కోసం భట్టి కృషి చేస్తున్నారన్నారు.మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ సిటీగా అభివృద్ధి చేయటం కోసం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, ఆదూరి శీను,కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

### జగన్ అడుగుపెడితే..

# మళ్ళీ శుద్ధి చేయాల్సివస్తుందని శ్రీవారే రానివ్వలేదు



తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్

**తిరుపతి, సెప్టెంబర్ 27 (నిఘా న్యూస్):** వైకాపా పాలనలో తిరుమలను పూర్తిగా అపవిత్రంతో పాటు అవినీతిమయం చేశారని,శ్రీవారి ఆలయాన్ని శుద్ధిచేసి పవిత్రమైన వాతావరణంలో భక్తులు దర్శనాలు చేసుకుంటుంటే మాజీ సీఎం జగన్ నిన్న శుక్రవారం తిరుమల దర్శనం చేసుకుంటానని రాష్ట్రవ్యాప్తంగా అలజడి సృష్టించారని, శ్రీవారి భక్తులు, పీఠాధిపతులు అన్యమతస్థుడైన జగన్ ఏడుకొండలకు రావాలంటే కచ్చితంగా డిక్లరేషన్ ఇవ్వాలని, డిక్లరేషన్ ఇవ్వని పక్షాన తిరుమలకు వచ్చే అర్హత జగన్ కు లేదని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తుంటే.దీనిని గ్రహించిన ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి జగన్ మోహన్ రెడ్డిని తిరుమల కొండకు రానివ్వకుండా చేశారని.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ పేర్కొన్నారు. శనివారం మీడియా ముందు జనసేన నేతలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తిరుమలకు వస్తానని ప్రకటించిన వెంటనే దాదాపు 30 వేల మంది వైసీపీ కార్యకర్తలు మార్గం పొడవున పక్కా ప్లాన్ తో, కోడి కత్తి,గులక రాయి లాంటి మరో సరికొత్త ఎత్తుగడులకు పాల్పడ్డారని కిరణ్ ఆరోపించారు. ఇది కాకుండా పాలక పక్ష కూటమి నేతలు జగన్ పై కోడిగుడ్లతో దాడి చేయడానికి ఉన్నారని వైసీపీ వాళ్లు తప్పుడు ప్రచారం చేయడంలో నిజాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ సీఎం అయినా తనకే తిరుమల దర్శన విషయంలో కూటమి వారు కుట్ర చేశారని ఇక సామాన్య దళితులు దర్శనం ఎలా చేసుకోగలరని అసత్యపు మాటలు జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదంతా రాజకీయ ప్రచారమేనని, నిజానికి శుక్రవారం కోర్టు కేసును తప్పించుకోవడానికి,పబ్జి గేమ్స్ ఆడుకోవడానికి, తిరుమలకు వెళ్లి డిక్లరేషన్తో శ్రీవారిని దర్శించుకుంటే భార్య భారతి ఇంట్లో అడుగుపెట్టనివ్వదని, పలు రకాల కారణాలతో జగన్ కొండకు దుమ్మా కొట్టాడని హాస్య చతురలు విసిరారు. ఈ మీడియా సమావేశంలో ఆకే పాటి సుభాషిని, మనోజ్,దుర్గ, కిషోర్,ఆది, సుమంత్, శ్రీనివాసులు, గోపి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**పటాన్ చెరు, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** పటాన్ చెరు పట్టణంలోని అమేధా హాస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. మంజీర విజ్ఞాన కేంద్రం, సిఐటియు సహకారంతో పట్టణంలోని శ్రామిక్ భవన్ లో ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం, అమేధా హాస్పిటల్స్ నిర్వాహకులు అర్జున్, బాసిత్, డాక్టర్ రాజేంద్ర, రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 10 రకాల జబ్బులతో పాటు వివిధ రకాల టెస్టులు, అవసరమైన వారికి ఉచితంగా మందులు సైతం అందజేయున్నట్లు చెప్పారు. ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు సీఐ ప్రవీణ్ రెడ్డి, అమేధ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు హాజరుకానున్నారని, పటాన్ చెరు పట్టణ, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

## ప్రపంచ రేబిస్ దినోత్సవం




**వరంగల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయి పేటలోని పశు వైద్య కేంద్రం లో ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని. పురస్కరించుకొని. శనివారం ఉచిత రోగ నిరోధక టీకాలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా జయంట్ డైరెక్టర్. డాక్టర్ బాలకృష్ణ హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ రెబిస్ దినోత్సవాన్ని జంతు ప్రేమికుల పెంపుడు కుక్కలకు టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టరు స్థానిక రంగసాయిపేట పశువైద్య అధికారి డాక్టర్ ఝాన్సీ .వి ఏ ఎస్ . హసీనా బేగం .వి ఏ. వీరమ్మ .ఓ ఎస్ .రమేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దామర కొండ కరుణాకర్ పూసల కిరణ్ దేవులపల్లి మధు కమలాకర్ సునీల్ వలుపదాసు కిరణ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**వరంగల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ నగరం లోని 32వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం కృషిచేసి అమరులైన వారి ఎందరో ఉన్నారు కానీ తన ప్రాణాలు రక్షించుకునే అవకాశాలు ఎన్ని ఉన్నా కూడా తాను అలా చేయలేదు, దేశం కోసం తన ప్రాణత్యాగానికి కూడా సిద్ధమయ్యాడని, చెల్లాచెదురుగా ఉన్న విప్లవ శక్తులు సంఘటితంగా మార్చిన వారు భగత్ సింగ్ అని, అదేవిధంగా మరణశిక్ష తప్పించుకుని యుద్ధం చేయమని మిత్రులు సలహా ఇచ్చినా,తన ఉన్నత ఆశయాలను అనుగుణంగా మరణశిక్ష అనుభవించడమే కర్తవ్యమని ఆ సలహాలు అన్నీ తిరస్కరించారని, నేటి యువతకు ,నాయకులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు భగత్ సింగ్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, పట్టుదలతో జీవితంలో ముందుకు వెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ కాంగ్రెస్ నాయకులు నరిగే శ్రీను, కొండ రాజు, శ్రీనురి శ్రీధర్, ఏ శ్రీను, బండి భాస్కర్, బ్రహ్మం, పోతు తిరుపతి, గౌడ సందీప్, అంకుష్, నీలం వినీత్, యాదగిరి, రమేష్, రామ రజిత, స్వప్న, బిఆర్ నగర్ సునీత, డాక్టర్ రాజమౌళి, ఐలయ్య మేస్త్రి మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి 71 లక్షలతో... అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్



**బోడుప్పల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోటి 71 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కార్యక్రమంలో శనివారం మేయర్ అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. వారితోపాటు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కమీషనర్, కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, బొమ్మక్ కళ్యాణ్, చందర్ గౌడ్, పద్మారెడ్డి, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా 23వ డివిజన్ లో నందలి మల్లయ్య నగర్ నాలా నుండి వాసవి నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, 1వ డివిజన్ నందలి క్రాంతి కాలనీ రోడ్ నుండి ద్వారకా నగర్ వరకు డ్రైనేజీ నిర్మాణ శంకుస్థాపన, 3వ డివిజన్ లోని జి జి గార్డెన్ ఎదురుగా నుండి హరిత హరమ్ కాలనీ గణేష్ మండపం వరకు సిసి రోడ్డు, ఫ్యూషన్ జిమ్ నుండి ఆర్టీసీ కాలనీ వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, 3, 4వ డివిజన్ లో సిసి రోడ్ నిర్మాణ శంకుస్థాపన, 4వ డివిజన్ లో అనఘాపురి కాలనీ, వివేక్ నగర్ కాలనీలో డ్రైనేజీ, లెక్చరర్స్ కాలనీ మెయిన్ రోడ్ నుండి అకాడమీ హైట్స్ స్కూల్, వివేకానంద కాలనీ, శ్రీ లక్ష్మి నగర్ కాలనీ, డిజిపి ఆఫీస్ నుండి ఎక్స్టెన్షన్ రోడ్ వరకు, శివ గణేష్ కిరణం నుండి చివరి వరకు సిసి రోడ్ నిర్మాణ శంకుస్థాపనలు చేయడం జరిగినవి.



## పేదలను కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్

### నారాయణ చెరువును పరిశీలించిన ఎంపీ ఈటల

**మేడ్చల్, సెప్టెంబర్ 28(నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నారాయణ చెరువు ఎఫ్టిఎల్ ప్రాంతాన్ని శనివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ చెరువు ముంపు బాధితులతో మాట్లాడారు. ఎవరు అధైర్య పడవద్దని బాధితులకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను కన్నీరు పెట్టిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతీ, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్లను ప్రారంభించిన ఎంపీఓ



**మేడ్చల్, సెప్టెంబర్ 28(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామ పరిధిలోని చెరువు దగ్గర బతుకమ్మ ఘాట్లను ఎంపీవో వినూత్న ప్రారంభించారు. గ్రామంలోని మహిళలు అందరూ ఎంతో సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు వెంకటేష్ గౌడ్, బిల్ కలెక్టర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నీతి పాఠాలు బోధించిన పోలీసులు



**నారాయణపేట, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** విద్యార్థి దశలో క్రమశిక్షణతో ఎదిగితే భవిష్యత్తు ఆనందకరంగా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్సై కుర్మయ్యలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం సోషల్ మీడియాతో పాటు సినిమాలకు అలవాటు పడి విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలిసి తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసిన యెడల ఎలాంటి వివరాలు తెలపవద్దని స్పష్టం చేశారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా తిరగడం కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా మహిళలను వేధించడం, అవహేళనగా మాట్లాడటం, ఉద్దేశపూర్వకంగా వెంబడించడం లాంటివి చేస్తే వెంటనే లోకల్ పోలీసులకు షి టీమ్ 8712670398 లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఈ విధంగా అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## అక్టోబర్ 3 నుంచి.. కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై చెవిరెడ్డి సమీక్ష



**తిరుపతి రూరల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. అక్టోబర్ 3 నుంచి 12వ తెదీ వరకు నిర్వహించే ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. శనివారం ఆలయం వద్ద కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఆలయంతో పాటు స్వామి వారి వాహనం విహరించే అన్ని ప్రాంతాల్లో బ్రహ్మోత్సవ కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.


**ఇప్పటికే ప్రారంభమైన ఏర్పాట్లు..**

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద చలువ పందిరిలు, రంగుల ముగ్గులతో ఎంతో అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయంతో పాటు గ్రామం రంగు రంగుల విద్యుత్ తీగలతో కటౌట్లతో దేదీప్యమానంగా విరాజిల్లే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ ఉద్యమకారుల సమితి డిమాండ్

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమితి(టియుఎస్) ఉద్యమ కారులు ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. భహుజన సత్త నాయకుడు, టియుఎస్ నేత బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన శనివారం మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్ లోని ఎస్సీ దళిత సంక్షేమ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశలో 369 మంది, మలి దశలో సుమారు 1200 మంది అమరులైనారనని, ఇంకా 400 మంది ఆచూకి తెలియలేదని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను, కళాకారులను బాగా వాడుకొని, అతి ఘోరంగా వారిని త్రొక్కివేశారని వెల్లడించారు. 600 మంది ఉద్యమకారులకు కొన్ని సదుపాయాలు కల్పించి, మిగతా 600 మందిని గాలికి వదిలేశారని ఆరోపించారు. అందుకే ఉద్యమకారులు శ్రమించి బిఆర్ఎస్ ను ఓడగొట్టడానికి కీలకపాత్ర పోషించారని స్పష్టం చేశారు. ఆర్థిక భారం పడకుండా పరిష్కరించే సమస్యలలో ఉద్యమకారులను, కళాకారులను గుర్తించి, వారికి తామ్ర పత్రాలు అధికారికంగా అందజేయాలని, ఉద్యమకారుల బోర్డును విస్తృత ప్రాతిపదికన అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ పాసులు (భార్యాభర్తలకు) ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని భర్తీల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా ఆర్థిక భారం పడే సమస్యలలో ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాల్లో 4 గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా రూ.30 గౌరవ వేతనాన్ని, పెన్షన్ గా ప్రతి నెల ఇవ్వాలని, అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఇవ్వాలని ఉద్యమకారులు ఏదైనా వ్యాపారం చేసుకోవడానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తధితుర డిమాండ్లతో పాటు స్థానిక ఉద్యమకారులు, ప్రజా సంఘాల నేతలు ప్రతిపాదించిన కొన్ని ప్రజలకు సంబందించిన మౌలిక సమస్యలు, తప్పుడు కేసులపై వెల్లడించిన న్యాయమైన, ప్రజాస్వామికమైన డిమాండ్లను టియుఎస్ నేత కళ్ళెపు చంద్రన్న ప్రకటించారు. భవిష్యత్తులో వీటి సాధనకు సమిష్టిగా ఉద్యమించే క్రమంలో టియుఎస్ కు సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్



యాదగిరి, జి.యాదగిరి, మోత్కూరు మల్లేష్, ఉద్యమ కళాకారుల వేదిక డోలక్ యాదగిరి, ఏ.యాదగిరి తధితరులు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారుల కృషి వెలకట్టలేనిదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారని, ఇది హర్షించదగిన విషయమే నని అన్నారు. కాని ఇల్లు నిర్మించుకునే స్థితిలో ఏ ఉద్యమకారుడు లేడని, ఉద్యమంలో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా ఎంతో నష్టపోయారని పేర్కొన్నారు ఉద్యమకారులకు సమస్యలు వెంటాడి వేదిస్తునాయని, అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో పిడిఎం చంద్రమౌళి, పికెఎం జాన్, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, టివిఐవి మబ్బుబాలు, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, పెల్లూరి సీతక్క, జి.ఉపేంద్ర, అభ్యుదయ, కవి, కళాకారుడు ఎస్.కె.మీరా, ఇఫ్టూ శివబాబు, ఇఫ్టూ శ్రామిక స్పందన షేక్ షావలి, బీఎస్పీ యాకస్వామి, బీసినేత వడ్డెర నర్సన్న, ఏ.ఆశయ్య, విష్ణు, కొన్నే వేణు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### పౌర హక్కుల దినోత్సవం...

## నిర్వహించని అధికారులపై చర్యలు తీసుకోండి

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్

**వరంగల్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసు మేరకు ప్రతి గ్రామ,పట్టణ కేంద్రాలలో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలి. మనిషిని మనిషిగా చూసే మానవ సమాజంకోసం, కులాల మధ్య ఉన్న అసమానతలను రూపుమార్చి, కులవివక్షత, అంటారానితంపై అవగాహన కార్యక్రమాల సదస్సులు నిర్వహించాలని, కాని ఎక్కడ కూడా జిల్లాలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించకుండ నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డి బిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రతి నెల జిల్లాలోని మండలాలు, గ్రామాలలో, పట్టణ కేంద్రాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ సర్క్యూలర్ జారి చేయాలని జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో వైవి గణేష్ కు జిల్లాలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని డిబిఎఫ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో గత కొన్ని నెలలుగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించకుండా పోలీస్,



రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన చోట కేవలం ఉన్నతాధికారులు పాల్గొనకుండా నామమాత్రంగా నిర్వహిస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు. జిల్లాలో గత ఆరు నెలలుగా డివియంసి సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే డివియంసి సమావేశాలు జిల్లా కలెక్టర్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధు కుమారస్వామి, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాణధాత చింత చెట్టుకింద...

## 16వ స్మారక ఐక్య సమావేశం

### ఎఫ్‌బిహెచ్ ఆధ్వర్యంలో మూసీ వరదల 116వ వర్ధంతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** 1908 మూసీ వరదల 116వ వర్ధంతిని పురస్కరించుకొని ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద (ఎఫ్.బీ.హెచ్), సివిల్ సొసైటీ గ్రూపులతో కలిసి శుక్రవారం అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలోని ప్రాణధాత చింత చెట్టుకింద 16వ స్మారక, ఐక్య సమావేశాన్ని నిర్వహించారు. ఎఫ్.బీ.హెహెచ్ ప్రధాన కార్యదర్శి శోభా సింగ్ సభను స్వాగతించారు. అలాగే ఆవరణలో కొన్ని మొక్కలు నాటారు. ఎఫ్.బీ.హెహెచ్ అర్బన్, రీజినల్ ప్లానర్ మనికొండ వేదకుమార్ అధ్యక్షత వహించారు. స్మారక సమావేశం రామ్ నివాస్ పరాశర్ చింత చెట్టు పాత్ర 1908 వరదల్లో దాని సహాయంపై అవగాహన కల్పించటంపై రచించిన 'ఆంకోన్ దేఖా హాల్ ఆఫ్ ఫ్లడ్స్' లావణి పాటను ఆలపించారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఎస్.ఆర్.డీ ఆర్ఫనేజ్ విద్యార్థులు ప్రకృతిని ప్రధానాంశంగా తీసుకున్న స్వాగత గీతంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ ప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన కృషిని స్మరించుకున్నారు. నగరంలోని నీటి వనరులను, మూసీ నదిని కాలుష్యం, ఆక్రమణల నుండి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. శుద్ధి చేసిన మిగతా నీటిని సురక్షితంగా నీటి వనరులు, మూసీ నదిలో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డా.జై కిషెన్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత,



తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం కన్వీనర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ రమణ నాయక్, ఆర్కిటెక్ట్ మౌనిక జేబీఆర్ఏసీ, గవర్నమెంట్ సిటీ కాలేజ్ ప్రొఫెసర్ శ్రీనివాస్ దూసి, ఫిల్మ్ మేకర్ రఘురామ చంద్ర, ప్రఖ్యాత ఫోటో గ్రాఫర్ వీరేష్ బాబు, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ శ్రీరామ్ రాజ్, ప్రొ. అన్వర్ ఖాన్, ఎఫ్బీహెచ్ డైరెక్టర్ కట్టా ప్రభాకర్, కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ బాష్, నరహరి, రాజలింగం, సుభాష్ రెడ్డి, ఎండీ అఫ్జల్, తురాబ్, శివరాణి, ఇలియాస్, శ్రీధర్, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్, సెయింట్ జోసెఫ్, ప్రగతి, రోస్ బడ్స్, సెయింట్ జోసెఫ్ స్కూల్స్ విద్యార్థి, అధ్యాపకులు, సివిల్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని...

## మోసం చేసిన బిఆర్ఎస్

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
- మొగిలిగిద్దలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**షాద్‌నగర్, సెప్టెంబర్ 28(నిఘా న్యూస్):** బీజేపీ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు అశోక్ గౌడ్ బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరు వెంకటేష్ గుప్తా, అగ్గి ప్రవీణ్, సురేష్, పొగుల నర్సింహ, శక్తి కేంద్ర సహ ఇంచార్జ్ పాలెపల్లి గిరి, బూతు అధ్యక్షులు మధగారి మహేష్ ,బూతు అధ్యక్షులుమల్లెల అనందు కుమార్, బూతు అధ్యక్షులు పిల్లి బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ ఓట్ల రాజకీయం చేస్తూ పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు షాద్ నగర్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. తరువాత ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను ఖచ్చితంగా నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసి,చివరికి షాద్ నగర్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దారి మళ్ళిస్తుందని, రైతులను, మహిళలను, నిరుద్యోగ యువతను, విద్యార్థులను, వివిధ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. ఈ సారి తెలంగాణా రాష్ట్రంలో అత్యధికంగా సభ్యులు కావాలని, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. జనసంఘ్ నుండి క్రమం తప్పకుండ ఈ కార్యక్రమాన్ని బీజేపీ నిర్వహిస్తుందని, ముఖ్యంగా యువతను మహిళలను పార్టీలో చేర్చుకోవాలనే ఉద్దేశంతో నిర్వహిస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా విస్తరించిందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించబోతుందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మొగిలి నర్సింలు, సారా అంజయ్య, పల్లెగట్టు శ్రీను, కోట్ల రవి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నేరస్తులకు సత్వరమే శిక్షలు పడాలి

### అప్పుడే నేరాలు చేయడానికి భయపడతారు

### దిక్చూచి ప్రివ్యూలో చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** సమాజాన్ని చైతన్యపరిచేవి, మంచి సందేశాన్ని ఇచ్చే షార్ట్ ఫిల్మ్‌లు నిరంతరం వస్తూ ఉండాలని చంచల్‌గూడ జైలు సూపరింటెంటెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో దిక్చూచి అనే షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, డా.స్రవంతి, డా.ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్యను ఇతివృత్తంగా తీసుకొని చిన్న చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ప్రివ్యూలో చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి సత్వర శిక్షలు అమలు కావాలని, బాలికలు, మహిళలపై జరిగే వేధింపులు, అఘాయిత్యాలపై చేసే వారికి భయం ఉంటుందన్నారు. ప్రతి మనిషిలో ఒక మార్పు కోసం ఈ చిత్రం దోహదపడుతుందన్నారు. ఈ చిత్రాన్ని రమేశ్ బాబు కొమటి నిర్వహించగా, శివనాగరాజు దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, డాక్టర్ స్రవంతి, డా. ఇందిరా ప్రియదర్శిని, సినిమా డైరెక్టర్ శివనాగరాజు, నిర్మాత రమేష్‌బాబు కొమటి, నటి హేమ, యాక్ సభ్యులు కొన్నె దేవేందర్, గంగాధర్, సినిమా బృందం ఆర్యన్ వర్మ, దినేష్619, క్రేజీ బాయ్స్ సాయి కిరణ్, డా. స్నిగ్ధ, ఎడిటర్ కేతన్ కుమార్ గౌడ్, కెమరామెన్ నవీన్ కుమార్ పొన్నాల, కలరిస్ట్ రామోజు మణికంఠ చారీ, మ్యూజిక్ హర్ష భరద్వాజ్, అసిస్టెంట్స్ గా జాఫరీ వలి, కృష్ణవంశీ సాంకేతికంగా పని చేసారు.

### బాల బాలికలకు

## డివిజన్ లెవెల్‌లో క్రీడల సెలక్షన్స్



**దమ్మపేట, సెప్టెంబర్ 28 (నిఘా న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్, సీనియర్ బాల బాలికలకు డివిజన్ లెవెల్ క్రీడల సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు జూనియర్స్ లలో బాల బాలికలు 14 సంవత్సరాల లోపు వయసు ఉండి, ఎనిమిదో తరగతి చదువుతూ ఉండాలని, పుట్టినరోజు సర్టిఫికెట్ 2011 సంవత్సరము కలిగి ఉండాలని, సీనియర్స్ బాలబాలికలు 17 సంవత్సరాల లోపు వయసు ఉండి 2008 డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలని ఆయన అన్నారు. ఈనెల 29న బాలికలకు, 30వ తేదీన బాలురకు డివిజన్ లెవెల్ ఎంపికలు చేయడం జరుగుతుందని, ఈ ఎంపికలకు ప్రతిభ కలిగిన విద్యార్థిని, విద్యార్థులను ప్రతి పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు మాత్రమే రావాలని, డివిజన్ లెవెల్ ఎంపికలకు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని, డివిజన్ లెవెల్ ఎంపికలకు ఏ డివిజన్ వారు ఆ డివిజన్లో ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని ఆయన అన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com